విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 11, అక్టోబర్ 2023

కోలుకోలేక యువకుడు మృతి

విశాలాంధ్ర - అవుకు : నాపరాతి గనిలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో అనిల్ (21) అనే యువకుడు కోలుకోలేక మృతి చెందినట్లు ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపిన వివరాల మేరకు.. సోమవారం ఉదయం చెర్లోపల్లి గ్రామ వెలుపల గల దూదేకుల బాలరాజు నాపరాతి గనిలో నుండి నాపరాళ్ల లోడుతో వస్తున్న ట్రాక్టర్‌కు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొనడంతో నాపరాల లోడుతో వెళుతున్న ట్రాక్టర్ గనిలోకి బోల్తా పడింది. ట్రాక్టర్ డ్రైవరు అనిల్‌కు తలకు బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం నంద్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం.. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి సుబ్బరాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. మృతుడికి వివాహం కాలేదని మృతుడు తండ్రికి ఇద్దరు కుమారులు వారిలో అనిల్ పెద్దవాడు అని తెలిపారు.

కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టేంత వరకు ఉద్యమించాలి

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తే పార్లమెంటు ముట్టడిస్తాం
ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్‌బాబు

విశాలాంధ్ర - నంద్యాల : కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టేంత వరకు ఉద్యమించాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేస్తే పార్లమెంటు ముట్టడిస్తామని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక జిల్లా సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్రకార్యదర్శి లెనిన్‌బాబు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లాభాల్లో నడుస్తూ లక్షలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అదానికి అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే దానికి తానా అంటే తందానా అనే పద్ధతిలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని నరేంద్రమోడీ దగ్గర తాకట్టుపెట్టి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 32 మంది విద్యార్థి, యువజన కార్యకర్తల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్ నేడు నష్టాల్లో లేకపోయినా నష్టాల్లో ఉందని అబద్ధాలు చెబుతూ అమ్మడానికి కుట్రలు చేస్తూ స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులందరిని రోడ్డున పడేయడానికి కుట్రలు చేస్తే చూస్తూ ఊరుకోమని కచ్చితంగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి, కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతామన్నారు. అంతే కాకుండా కడప స్టీల్ ప్లాంట్‌ను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి ఇంతవరకు ప్రారంభించకపోవడం దుర్మార్గమన్నారు. ఇదే కడప స్టీల్ ప్లాంట్ ను దాదాపు ఐదు మంది ముఖ్యమంత్రులు శంకుస్థాపన చేశారని, అయినా కడపస్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగక పోవడంలో అంతర్యేమిటని ప్రశ్నించారు. తక్షణమే జగన్ ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపి, కడపస్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టకపోతే కచ్చితంగా ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా కార్యవర్గసభ్యులు సుంకన్న, ధనుంజయుడు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగరాముడు తదితరులు పాల్గొన్నారు.

పట్టాలిచ్చారు... ఇంటి స్థలాలు మరిచారు

గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా , ఆత్మకూరు తాలుకా, కొత్తపల్లి గ్రామ పేద ప్రజలకు గత ప్రభుత్వం 2004లో ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని, కానీ ఇంత వరకు ఇండ్ల స్థలాలు చూపించలేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఇళ్ల పట్టాలిచ్చి 20 సంవత్సరాలయినా, రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకులకు తల వంచి పేదవారికి అన్యాయం చేశారన్నారు. ఈ విషయంపై తహశీల్దార్ స్పందించకపోవడంతోనే నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. తక్షణమే ఇల్లు మంజూరు చేసి ఇవ్వాలని లేనిపక్షంలో బాధితులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లాఉపాధ్యక్షురాలు జి.లక్ష్మీదేవి, మండల కార్యదర్శి మద్దిలేటి, రాణి, కొత్తపల్లి మండల కార్యదర్శి మాణిక్యమ్మ, నాగమణి నరసయ్య రాణి తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-అవుకు : రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీ శనగలను రైతు లు సద్వినియోగం చేసుకోవాలని మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం రైతు భరోసా కేంద్రం వద్ద చేపట్టిన శనగల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ రైతులు సబ్సిడీ చెనగలను ఇతరులకు అమ్ముకోకుండా సద్వినిగం చేసు కోవాలన్నారు.అన్ని రైతు భరోసా కేంద్రాల్లో శనగల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అన్నారు. మండలానికి 1800 కింటాలు రాయితీ శనగలు వచ్చాయన్నారు. ఎంపీపీ కార్యాలయ పరిపాలన అధికారి వెంకటేశ్వర్లు, రైతులు భాస్కర్ రెడ్డి, చాకలి ఆంజనేయులు, పవన్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు.చంద్రబాబు అక్రమ అరెస్టుపై మాజీమంత్రి భూమా అఖిలప్రియ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. అందులో భాగంగా మండలంలోని మర్రిపల్లెలో బాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమం మంగళవారం చేపట్టారు. ఈసందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి బాబు అక్రమ అరెస్టుపై ప్రజలకు వివరించారు. టీడీపీని బలహీనపరిచేందుకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రని ప్రజలకు వివరించారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా టీడీపీ విజయం ఆగదని అఖిలప్రియ మీడియాతో అన్నారు.బాబును అక్రమంగాఅరెస్టు చేసి జైల్లో పెట్టడంతో టీడీపీకి విశేష ఆదరణ లభించిందని తెలిపారు. ప్రతిఒక్కరూ బాబు అక్రమ అరెస్టును ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు పత్తి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమయానికి తెరుచుకోని పశు వైద్యశాల

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. దీంతో పశువులను చికిత్స కోసం తీసుకువచ్చే యజమానులకు తిప్పలు తప్పడం లేదు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 వరకు పశువులకు వైద్యచికిత్స నిర్వహించవలసిన అధికారులు, సిబ్బంది మంగళవారం 10 గంటలు దాటిన పశువైద్యశాలకు రాలేదు కనీసం తాళాలు కూడా తెరవలేదు. జబ్బున పడ్డ పశువుల మందుల కోసం వచ్చిన కలవటాల గ్రామానికి చెందిన ఇరువురు రైతులు సిబ్బంది కోసం ఎదురు చూస్తూ బయటే ఉండిపోయారు. ప్రభుత్వ అధికారులు సిబ్బంది సకాలంలో హాజరయ్యాల ప్రభుత్వం బయోమెట్రిక్ ఫేషియల్ అటెండెన్స్ అమలు చేస్తున్న అధికారుల తీరు మాత్రం మారకపోవడం గమనర్హం.

శాంతిభద్రతలు కాపాడాలి

విశాలాంధ్ర- బనగానపల్లె: పట్టణంలోని పోదుపు భవనంలో అవుకు నూతన ఎస్ఐ మేకల విష్ణు నారాయణ యాదవ్ మంగళవారం బనగానపల్లె నియోజక వర్గ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈసందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అవుకు మండలంలో శాంతి భద్రతలు కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేశి రెడ్డి పాల్గొన్నారు.

విబిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ భూములు ఇవ్వాలి

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలోని ఎస్సీ ,బీసీ, నిరుపేద విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ భూములు పంచి దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకోవాలని రాష్ట్ర దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షులు వంకధార రవికుమార్ కోరారు. మంగళవారం ఆయన అర్హులైన విభిన్నప్రతిభా వంతులకు భూములు ఇవ్వాలని కోరుతూ విభిన్న ప్రతిభా వంతులతో కలిసి తహసీల్దార్ రవీంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2000 సంవత్సరం నుంచి ఎస్సీ బీసీ వికలాంగులకు భూములు ఇవ్వాలని కోరుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రుద్రవరం మండలం సంబంధించి 2018 సంవత్సరంలో చిత్రేనిపల్లి, రుద్రవరం సమీపంలోని ఉన్న గుట్ట కొండ లక్ష్మీ నరసింహ స్వామి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బంజరు భూములు సర్వే నెంబర్ 647 ,3 67, 366, 340 ఉన్న భూములను వికలాంగులకు అనుభవ దారులుగా గుర్తించి భూములు కేటాయించాలన్నారు. అలాగే భూమి లేని వారికి 3, నుంచి 5, ఎకరాల దాకా ప్రభుత్వ భూములను ఇవ్వాలన్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటివరకు ఎన్నోసార్లు తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. వారు ఎంతకు స్పందించకపోవడంతో జిల్లాకలెక్టర్ స్పందన కార్యక్రమంలో 20 మంది అర్హులైన విభిన్న ప్రతిభావంతులకు భూములు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం భూములు కేటాయించాలని కోరుతూ తహసీల్దార్ కూడా వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి వెంటనే 20కుటుంబాల వారికి భూములు మంజూరు చేసి పట్టాదారు పాసుపుస్తకాలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, శ్రీనివాసులు, వెంకట నారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ శివారులోని పెద్ద చింత కుంట సమీపంలో ప్రారంభోత్స వానికి సిద్ధంగా ఉన్న టిడ్కో గృహాలను ఎమ్మెల్యే గంగుల బ్రిజెంద్రారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, టిడ్కో డిఈ పవన్‌కుమార్ లకు పలు సూచనలు ఇచ్చారు. ఈనెల 17న టిడ్కో గృహాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా పూర్తికాని మౌలిక వసతులు వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఏఈ వెంకట నాయక్, మున్సిపాలిటీ ఏఈ సురేంద్ర ఉన్నారు.

పంటల నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : పంట నమోదు చేసుకున్న రైతులు తప్పకుండా ఈకేవైసి చేపించుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వం ద్వారా వచ్చే పంట నష్ట పరిహారం, పంటల భీమా, సున్న వడ్డీ పంట రుణాలు మరియు మద్దతు ధరకు పంటను అమ్ముకోవడం వంటి ప్రయోజనాలు పొందడం అసాధ్యమని మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు 9,850 మంది రైతులు ఈకేవైసి చేపించుకున్నారని, ఇంకా 771 మంది రైతుల ఈకేవైసి చూపించుకోకుండా ఉన్నారన్నారు. వారందరు సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను సంప్రదించి ఈకేవైసి చేపించుకోవాలని సూచించారు. ఈకేవైసి గడువు బుధవారం(నేటి)తో ముగుయనుండడంతో రైతులు పూర్తి చేసుకోవాలని ఏవో తెలిపారు.

విద్యలో రాణిస్తే.. ఉన్నత స్థాయికి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : విద్యార్థులు విద్యలో ఉన్నతంగా రాణించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలరని పట్టణ సీఐ రమేష్‌బాబు సూచించారు. స్థానిక వైపీపీఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం నీ లక్ష్య సాధన కోసం ఏ విధంగా సాధన చేస్తావు అనే అంశంపై 8,9,10 విద్యార్థులకు వ్యాసరచన పోటీలు సీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. 11న బుధవారం ప్రపంచ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ఈ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ తాము అనుకున్న లక్ష్యసాధన దిశగా విద్యార్థులు శ్రమించాలన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరరాఘవయ్య, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

హక్కుల సాధనకు నాయకుల బాటలో నడుద్దాం

విశాలాంధ్ర - బనగానపల్లె : సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నేతాజీ ములాయంసింగ్ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బనగానపల్లెలో సమాజ్ వాది పార్టీ ఆధ్వర్యంలో బీసీసంఘాల నేతలు ములాయం సింగ్ యాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ నాయకులు పాండురంగ యాదవ్, కురువ తిరుపాలు, దస్తగిరి,గిడ్డయ్య, రాజశేఖర్, హనుమంతు, కుమారస్వామి, మహేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ కలలుగన్న కులగణన కోసం కలిసికట్టుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. మహిళా బిల్లును తీర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు పంచిపెట్టారు.

గ్రంథాలయ నిర్మాణం పూర్తి చేయండి

విశాలాంధ్ర - పాములపాడు: గ్రంథాలయ నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీ కాటం ప్రకాష్ సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన పాములపాడులోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మితంగా తనిఖీ చేశారు. గ్రంథాలయ రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రంథాలయాధికారి సి.వి. కృష్ణారెడ్డి తో కలిసి గ్రంథాలయ నూతన భవనం దగ్గరికి వెళ్లి అక్కడి పనులు పరిశీలించి, కాంట్రాక్టర్ నాగన్నకు పలు సూచనలు ఇచ్చారు. గ్రంథాలయ భవన పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం మరిచిన ప్రభుత్వం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : వైసీపీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వస్తే విభిన్న ప్రతిభావంతుల సంక్షేమాన్ని పట్టించుకుంటామని అధికారంలోకి రాగానే విభిన్న ప్రతిభావంతులను విస్మరించారనీ విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు దేవరాజు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2017లో ప్రతిపక్ష హెూదాలో కోవెలకుంట్ల పాదయాత్రలో భాగంగా వచ్చిన జగన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించినట్లు గుర్తు చేశారు. గత ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు రూ.3వేల పెన్షన్ ఇచ్చేదని ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే రూ.3వేలను పంపిణీ చేయడం తగునా అన్నారు.విభిన్న ప్రతిభావంతులకు బ్యాక్లాగ్ పోస్టులు ఏమయ్యాయని,ఒక్కరికైనా ఇళ్లస్థలం ఇచ్చారా ప్రశ్నించారు. విభిన్న ప్రతిభావంతులకు రాజకీయ భవిష్యత్తు కల్పిస్తామని చెప్పి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఒక్కరికైనా కేటాయించారని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను సీఎం నిలబెట్టుకోలేకపోయారని దేవరాజు ఎద్దేవా చేశారు.

కళాశాల అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట నరసయ్య అన్నారు. మంగళవారం స్థానిక డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రణాళిక అభివృద్ధి మండలి మొదటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కళాశాల అభివృద్ధి మండలి సభ్యులు పువాడి భాస్కర్, వేముల వెంకటేశ్వర్లు, గంజి రాజశేఖర్, రాజన్న, డాక్టర్ రాజేశ్వరమ్మలు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి సంక్షేమానికి తమవంతు సహాయం అందజేస్తామని తెలిపారు. సమావేశంలో సభ్యులు పద్మావతిభాయి, విద్యాసాగర్, కృష్ణ, సుమిత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సార్‌బీసీలో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర - బనగానపల్లె : మండల పరిధిలోని నందవరంలో ఎస్సార్‌బీసీ కాలువలో యువకుడు పడి మృతి చెందిన విషాదసంఘటన మంగళవారం చోటు చేసుకుంది.నందవరంకు చెందిన చాకలి మధు (25) మృతి చెందారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నందివర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.

15 నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - అవుకు : మండల కేంద్రమైన అవుకులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈనెల 15 నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తాడేపల్లి నాగేంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. అనంతరం ఆయనమాట్లాడుతూ 15న రాజరాజేశ్వరీదేవి,16న అన్నపూర్ణాదేవి,17న గాయత్రీదేవి, 18న బాలా త్రిపుర సుందరీదేవి, 19న మహాలక్ష్మిదేవి, 20న సరస్వతిదేవి, 21న ధనలక్ష్మిదేవి, 22నదుర్గాదేవి,23న విజయలక్ష్మిదేవి,24న వసంతోత్సవంతో దేవీనవరాత్రి ఉత్సవాలు ముగుస్తాయని ఆయన తెలిపారు.

చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బనగానపల్లె: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, చంద్రబాబు విడుదల వ్వాలని బీసీ ఇందిరారెడ్డి నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు బీసీ ఇందిరని శాలు వాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి.వి.కుమార్ రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ మౌలిశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : పేద ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తోగూర్ ఆర్థర్ అన్నారు. మంగళవారం మండ్లెం సచివాలయం-2 పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పాల్గొని వైద్య శిబిరంను వారు పరిశీలించి వైద్యులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలకు సూచించారు. అనంతరం పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులచే ప్రతిజ్ఞ,జాతీయగీతం చెప్పించారు. విద్యార్థులు సక్రమంగా చెప్పకపోవడంతో ఉపాధ్యాయులపై ఆయన అగ్రహారం వ్యక్తం చేశారు. పిల్లలకు చదువు చక్కగా చెప్పాలని ఉపాధ్యాయులకు సూచించారు.

బనగానపల్లె : మండలం పరిధిలోని చెరువుపల్లెలో మండల అభివృద్ధి అధికారి శివ రామయ్య ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్య శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ఉయ్యాలవాడ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలందరికీ సంపూర్ణ ఆరో గ్యం లభిస్తుందని మండల అధ్యక్షురాలు బుద్దా భాగ్యమ్మ అ న్నారు.మంగళవారం సుద్దమల్లలో ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యశిబిరంలో 329 మందికి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

కొలిమిగుండ్ల : చింతలాయిపల్లిలో ఎంపీడీవో ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్షను మంగళవారం వైసీపీ మండల కన్వీనర్ గురువిరెడ్డి ప్రారంభించారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్నారన్నారు.

దేశంలో బీసీలకు మద్దతుగా బీసీ కులగణనకు కాంగ్రెస్ సిద్ధం

సిఎం జగన్‌కు బీసీలపై ప్రేమ ఉంటే తక్షణమే కులగణన చేపట్టాలి
రాహుల్‌కు కృతజ్ఞతలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు లక్ష్మీనరసింహ

విశాలాంధ్ర - నంద్యాల : దేశంలో బీసీల కుల జన గణనకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవ అంగీకారం తెలపడం చాలా సంతోషమని, ప్రధానంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,రఘువీరారెడ్డి, పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.నంద్యాల పార్లమెంట్ డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జె.లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వెంటనే కుల గణన చేపట్టాలని రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షుడిని అడగడం వెంటనే ఆయన తీర్మానం చేయించడం సంతోషదాయకమన్నారు. దేశంలో బీసీలు, ఎస్సీ, ఎస్టీల జనాభా తెలిస్తేనే వారి అభి వృద్ధికి విద్య, వైద్యం, ఆర్థిక, న్యాయానికి కృషి చేయడానికి మార్గాలు మరింత సుగమం అవుతుందన్నారు. సీఎం జగన్ కు బిసిలపై ప్రేమ ఉంటే వెంటనే రాష్ట్రంలో కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, డీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు పఠాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చింతలమోహన్ రావు, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ ఉకొట్టు వాసు తదితరులు పాల్గొన్నారు.

మూతబడ్డ వసతి గృహాన్ని పునఃప్రారంభించాలి

విశాలాంధ్ర -నందికొట్కూరు : మూత పడిన సంక్షేమ హాస్టల్‌ను తిరిగి పునర్ ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహానంది అన్నారు. మంగళవారం నందికొట్కూరు లోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేయడానికి వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ మహానంది మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపుగా 3 వేలకు పైగా విద్యార్థులు గ్రామాల నుంచి నందికొట్కూరుకు విద్యను అభ్యసించడానికి వస్తుంటారన్నారు. కానీ నేడు వసతిగృహం లేకపోవడంతో చాలా మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారన్నారు. అయితే గతంలో ఇక్కడ చిన్నపిల్లల వసతిగృహం ఉండేదని, కానీ నేడు పిల్లలు లేరన్న నెపంతో వసతిగృహన్ని మూసివేయడం జరిగిందన్నారు.తద్వారా చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే మానివేస్తున్నారన్నారు. అంతేకాకుండా నేడు నూతన మెనూ తీసుకురావడం చాలా ఆనందం అయితేమెనూ ప్రకారం వసతి గృహాల్లో ఎక్కడ కూడా భోజనం అమలు కావడం లేదన్నారు. ఈ విషయం దృష్టిలో ఉంచుకొని మెనూ ప్రకారం అమలయ్యే విధంగా చూడాలని వారు కోరారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. సీపీఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి, రమేష్ బాబు తదితరులు వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

నేషనల్ హైవే పనుల్లో స్థానిక డ్రైవర్స్‌కి ఉపాధి కల్పించాలి

డి.పట్టా భూములకు నష్టపరిహారం చెల్లించాలి
సిద్దేశ్వర గిరిజనులకు సదుపాయాలు కల్పించాలి
సీపీఐ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర - నందికొట్కూరు : కర్నూలు -గుంటూరు వరకు జరిగే నేషనల్ హైవే పనులలో స్థానిక ఆపరేటర్స్ డ్రైవర్స్ నిరుద్యోగులకు మొదటి ప్రాధాన్యత ఉపాధి అవకాశాలు కల్పించాలని, భూములు కోల్పోయిన డి.పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించాలని జూపాడుబంగ్లా మండలం సిద్దేశ్వరం గ్రామ గిరిజనులకు విద్యుత్, పక్కా గృహాలు మౌలిక సదుపాయాలు కల్పించాలని,రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరుతూ నంద్యాల జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డికి సీపీఐ జిల్లా నాయకులు రఘురాంమూర్తి,రమేష్ బాబులు వినతిపత్రం అందించారు. మంగళవారం నంది కొట్కూరు పట్టణంలోని కొణిదెలరోడ్డులో ఉన్నటువంటి జగనన్న కాలనీలను సందర్శించి అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో వందలాదిమంది నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు డ్రైవర్లుగా వలసలు వెళ్లి జీవిస్తున్నారని తక్షణమే స్థానికంగా చేసే నేషనల్ హైవే పనుల్లో మొదటి ప్రాధాన్యతగా ఆపరేటర్స్ డ్రైవర్స్‌కి అవకాశాలు కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. కంపెనీలు స్థానికులను విస్మరిస్తే తగదని విలువైన భూములు త్యాగం చేస్తున్న ఈప్రాంత వాసులను ఆదుకోవాలన్నారు.అదేవిధంగా జూపాడుబంగ్లా మండలంలో అత్యధిక శాతం డి.పట్టాదారులు నేసనల్ హైవేలో భూములు కోల్పోయారని వారికి నష్టపరిహారం చెల్లించి పనులు చేపట్టాలని, రైతులకు సమాచారం లేకుండా రోడ్డును వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. మంచాల మజారా సిద్దేశ్వరం గ్రామంలో గిరిజన కుటుంబాలు మౌలిక సదుపాయాలకు దూరంగా పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్నారని అంధకారంలో బతుకులు కొనసాగిస్తున్నారన్నారు. తక్షణమే వారికి విద్యుత్ సౌకర్యం పక్కా గృహాలు నిర్మించి.. మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు. ఆర్‌బీకే కేంద్రాల్లో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ఆర్బికే కేంద్రాలకు యూరియా సరఫరా చేయాలని వారు కోరారు. పోతిరెడ్డిపాడు, రోళ్ళపాడు ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. పై సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్న కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మహానంది వినోద్ తదితరులు పాల్గొన్నారు.

2.0 వర్షన్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన 2.0 వర్షన్‌తో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ అబ్దుల్ సత్తార్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ కమిష నర్ మరియు ఐజి రామకృష్ణ ఆధ్వర్యంలో డిఐజి రవీంద్ర నాథ్ మంచి ఫలితాలు వచ్చే విధంగా ఈ వర్షన్‌ను తయా రు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఆన్లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇతరుల మీద ఆధార పడాల్సిన అవసరం లేదన్నారు. దర ఖాస్తుదారుని ఆధార్ కార్డుతో లింకు చేయబడిన ఫోన్ కు ఓటిపి రావడం ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుందన్నారు. ఈ విధానం ద్వారా ఎలాంటి తప్పులు జరగవని తప్పుడు డాక్యుమెంట్లు కూడా రావన్నారు.

బాబుకు మద్దతుగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల కాళికంబ చంద్రశేఖర స్వామి ఆలయం..ఆత్మకూరులో బాబు అక్రమకేసుల నుంచి విముక్తి కలగాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని బేతానియ చర్చిలో నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నందికొట్కూరులో శ్రీ పంచముఖి ఆంజనేయస్వామికి పార్టీ శ్రేణులు తమ నాయకుడు బాబును జైలు నుండి కడిగిన ముత్యంలా బయటకు వచ్చేందుకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొలిమిగుండ్ల : చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న శ్రేణులు

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 11, అక్టోబర్ 2023

సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : సాగు,త్రాగు నీరు అందించి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత టీబీపీ బోర్డ్ అధికారులపై ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి,పట్టణ కార్యదర్శి సుదర్శన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం టీబీపీ బోర్డు కార్యాలయం ముందు జరిగిన ఆందోళన కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా ఎన్నుకొని ఆధారపడిన రైతులకు ఈ డిసెంబర్ నెలాఖరి వరకు ఎల్ఎల్‌సి కాలువ ద్వారా నీళ్లు అందివ్వాలని కోరారు. వ్యవసాయం తో పాటు పట్టణ,మండల కేంద్రాలలో మూడు లక్షల మంది జనాభాకు త్రాగునీరు అందిస్తూ దాహార్తి తీర్చడానికి ఎల్ఎల్సీ కాలువ తోడ్పాటు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న సిపిఐ సహాయ కార్యదర్శి విరుపాపురం నరసప్ప, బికేఎంయు డివిజన్ అధ్యక్షులు గంగన్న, రైతు సంఘం కార్యదర్శి ఎల్లప్ప, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామి, విజయ్ ,యూసఫ్ కమిటీ మెకానిక్ వలి, శాఖ హర్షద్,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు షేక్షావలి,ఏఐటియుసి వైటి భీమేష్, బసాపురం కరెంట్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

16న రైతుల మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : కర్నూలును తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని కోరుతూ అక్టోబర్ 16న కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన రైతుల మహా ధర్నాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య,ఏ.పీ.రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.జగన్నాథం పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు సిపిఐ జిల్లా కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురువని కారణంగా రైతులు వేసిన ప్రధాన పంటలు పత్తి, వేరుశనగ, కంది, ఆముదము, జొన్న, కొర్ర, తదితర పంటలు మొలక దశలోనే వాడిపోయి ఎండిపోవడంతో పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. విత్తనాలు ఎరువులు సేద్యపు ఖర్చుల కోసం రైతులు పెట్టిన పెట్టుబడులు చేతికి రాక నష్టపోయారని,ఖరీఫ్ సీజన్ ముగిసిపోయింది కాబట్టి కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు మొత్తం మాఫీ చేయాలని కోరారు.సిపిఐ,ఏ.పీ.రైతు సంఘాల ఆధ్వర్యంలో దశలవారిగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ జిల్లాలోని ప్రజాప్రతినిధులు,అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. కర్నూలు జిల్లా ప్రజలు వైసిపి ప్రభుత్వానికి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారని వైసిపి ప్రభుత్వ స్థానిక ప్రజాప్రతినిధులు మాత్రం జిల్లా రైతాంగాన్ని పూర్తిగా విస్మరించర న్నారని విమర్శించారు. కరువు జిల్లాగా ప్రకటించాలని ఇప్పటికే సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధు లకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఉంది తప్ప ప్రజా ప్రతినిధులకు స్పందన లేకుండా పోయిం దని వారు ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లాకు కరువు జిల్లాగా ప్రకటించి వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ తో పాటు రైతులు బ్యాంకుల్లో తీసుకు న్న అన్ని రకాల పంట రుణాలు రద్దు చేయాలని,పంట వేసి నష్టపోయిన ప్రతి రైతుకు పత్తి, వేరుశనగ, ఆముదము, కంది, జొన్న పంటలకు ఎకరాకు 40వేల పంట నష్టపరిహారం, ఉల్లి,మిర్చి, ఉద్యానవన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని,పశువులకు పశుగ్రాసం పంపిణీ చేయాలని, గ్రామాల్లో ప్రజలు వలసపోకుండ ఆపడా నికి ఉపాధి హామీపథకం కింద తక్షణమే పనులు కల్పించా లని డిమాండ్ సాధన కోసం అక్టోబర్16 వ సిపిఐ,రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ మహా ధర్నాలో సిపిఐ శ్రేణులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొని విజయవం తం చేయాలని వారు వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో సిపిఐ కర్నూలు నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్ బాబు,నగరసహాయ కార్యదర్శి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి పాల్గొన్నారు.

పేదలకు అందని బియ్యం

విశాలాంధ్ర-కౌతాళం రూరల్ : నెలలో పక్షం రోజులు గడిచిన చౌక దుకాణాల ద్వారా పేదలకు అందాల్సిన బియ్యం నిలిచిపోవడంతో పేద ప్రజలు అంగట్లో బియ్యం కొనలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి నెల 10వ తేదీ లోపే పేద ప్రజలకు చౌక దుకాణాల ద్వార బియ్యం సరఫరా జరిగేది. అక్టోబర్ నెల ప్రారంభం నుండి సర్వర్ లేకపోవడంతో బియ్యం పంపిణీ కార్యక్రమం నిలిచిపోయింది. ప్రజలు బియ్యం లేక అంగట్లో కొనలేక దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ సిబ్బంది తమకు అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్లదీయడం పలు విమర్శలకు దారితీస్తుంది. జిల్లా అధికారులు స్పందించి స్పందించి బియ్యం పంపిణీకి పంపిణీకి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ వివరణ : బియ్యం పంపిణీ కార్యక్రమం పై రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ ను వివరణ కోరగా రాష్ట్రమంతా సర్వర్ సమస్య నెలకొని ఉందన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకోవడం జరిగిందని త్వరలోనే పేదలకు ఆఫ్లైన్ ద్వారా బియ్యం పంపిణీ చేస్తామని అన్నారు.

కరెంట్ కోతలు... ఎండుతున్న పంటలు

విశాలాంధ్ర - దేవనకొండ : పెరిగిన కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిపోవడంతో పాటు సరైన వర్షాలు కురవకపోవడంతో నీటి బోరుబావి లపైనే రైతులు ఆధారపడుతున్నారు. సక్రమంగా కరెంట్ రాకపోవడం తో పాటు కోతలు అధికంగా ఉండటం తో పంటలను కాపాడుకోవడానికి ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి ఎప్పుగా పెరిగిన పంటలు కళ్ళముందే ఏడుపోయేలా మారుతుండటంతో రైతుల బాధ వర్ణతీతం. బోరు బావిల కింద మిరప, ఉల్లి, మినుములు తదితరులు పంటలు సాగు చేశారు. అధికారులు స్పందించి కరెంట్ కోతలు లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

వ్యవసాయానికి పగలే విద్యుత్ సరఫరా చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతులకు ప్రభుత్వం అందజేసే విద్యుత్‌ను పగటిపూట 9 గంటలు సరఫరా చేయాలని రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ డిమాండ్ చేశారు. మంగళవారం పెద్దకడబూరులోని స్థానిక సబ్ స్టేషన్ లో జూనియర్ లైన్ మెన్ సురేష్, ఆపరేటర్ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ విద్యుత్ ను వేళా పాళా లేకుండా సరఫరా చేయడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పూట కరెంటు ఇస్తుండటంతో రైతులు అనారోగ్యానికి గురవుతున్నారని ఆరోపించారు. ఉదయం 8 విద్యుత్ సరఫరా చేయాలని గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంటు ఇవ్వాలన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి పగటిపూట విద్యుత్ సరఫరా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు ప్రహల్లాద్, అంజినయ్య, ఉరుకుందు,లక్ష్మన్న,రాముడు,హనుమన్న,నాగరాజు పాల్గొన్నారు.

అక్రమ సారాను అరికట్టండి

విశాలాంధ్ర - హొళగుంద : సిరుగుప్ప తాలూకా లోని బంద్రాల గ్రామం నుండి గజ్జహల్లి వంద వాగాలి గ్రామాల మీదుగా రోజు కర్ణాటక మద్యం సరఫరా అవుతుందని మాజీ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కాలప్పచారి ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రోజు ద్విచక్ర వాహనాలపై మద్యం సరఫరా అవుతున్న సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని వాపోయారు. కర్ణాటక అక్రమసార వ్యాపారం జోరుగా కొనసాగుతుందని కర్ణాటక అక్రమ మద్యాన్ని సేవించి ప్రజలు వ్యవసాయ కూలీలు కార్మికులు ఆర్థికంగా నష్టపోవడమే కాక ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఆక్రమ కర్ణాటక సారాను అరికట్టాలని లేకపోతే మండలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రైతుల ఈ- కేవైసీ గడువు పొడిగించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన కారణంగా రైతులు ఈ-కేవైసీ చేయించుకోలేదని, వారి ప్రయోజనాల దృష్ట్యా ఈ- కేవైసీ ఈ నెల చివరి వరకు గడువు పొడిగించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కే.లక్ష్మారెడ్డి,కే.జగన్నాథం ఒక మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ - కేవైసీ నిలిచిపోయిందని, దీంతో జిల్లాలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా వలసలు వెళ్లిన రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ- కేవైసీ చేయించుకోని కారణంగా రైతులకు పంట నష్ట పరిహారము,సబ్సిడీలు,పంట భీమా అందే అవకాశం ఉండదన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి తక్షణమే సమస్య యొక్క తీవ్రతను గుర్తించి ఈ- కేవైసీని ఈ నెల 31 వ తేదీ వరకు పొడిగించాలన్నారు.

డిసెంబర్ ఆఖరి వరకు సాగునీరు అందించాలి

విశాలాంధ్ర - చిప్పగిరి : ఈ నెల 10న హంద్రీనీవా కాలువకు సాగనీరు నిలుపుదల చేస్తామని అధికారులు చెప్పడంతో అప్పులు చేసి పంటలు సాగు చేసిన రైతుల పరిస్థితి ఏమిటని చిప్పగిరి మండల వైయస్సార్సీపి నాయకులు, మండల కో ఆప్షన్ మెంబర్ సర్వర్ ఖాన్ ప్రశ్నించారు. మంగళవారం మండల కేంద్రమైన చిప్పగిరి లోనే ఆయన పాత్రకేళితో మాట్లాడుతూ పొలాల పైన ఆధారపడి కుటుంబాలు జీవనం గడుపుతున్నారని, సరైన సమయంలో వర్షాలు కురువకపోయినప్పటికీ మండల కేంద్రమైన చిప్పగిరి తో పాటు బంటనహాలు, ఏరూరు, డేగల హాల్, బెల్డోనా, తిమ్మాపురం, నగర డోన, రామదుర్గం , హాలహర్వి మండలం అర్థగేరీ, కొక్కర చెడు మల్లికార్జున పల్లి గ్రామాల రైతులు అప్పులు చేసి కాల్వ కింద మిరప పంటలు సాగు చేయడం జరిగిందని అన్నారు. కనుక సంబంధిత ఇరిగేషన్ అధికారులు పంట పొలాల్లో సాగు చేసిన రైతులను దృష్టిలో ఉంచుకొని డిసెంబర్ నెలకరి వరకు సాగునీరు అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : దశాబ్దాకారంగా పెండింగ్ లో ఉన్న రాజోలి బండ డైవర్షన్స్ స్కీమ్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని ఏపీ రైతు సంఘం తాలూకా కార్యదర్శి కేసి.జబ్బర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమియుల్లా, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మాగురుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగు టీఎంసీల గల ఆర్డీఎస్ కుడికాలవ నిర్మాణాన్ని పూర్తిచేసి 40,000 ఎకరాలకు సాగునీరు అందించాలని కోరుతూ ఎమ్మిగనూరు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 10,11 తేదీలలో వార్డల సచివాలయల కార్యదర్శిలకు వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయం మేరకు ఇవాళ బుధవారం 1,7,8,10,11,12,16,17 వార్డు సచివాలయాల కార్యదర్శులకు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాజా, రామంజి,నరసింహులు, ఇస్మాయిల్,వలి, వెంకటేష్,అబ్దుల్ నబి, రాము,ఆంజనేయ, ఖాదర్,సమీర్,బజారి,టైలర్ ఇస్మాయిల్, పాల్గొన్నారు.

నందవరం : ఆర్డీఎస్ కాలువ నిర్మాణాన్ని పూర్తిచేయాలని సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు పంపన్న గౌడ్ అన్నారు. మంగళవారం నందవరం ,కనకవీడు, గ్రామ సచివాలయాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మద్యాంతరంగా ఆగిపోయిన ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తిచేసి ఎమ్మిగనూర్ ప్రాంతంలో 40 వేల ఎకరాలకు సాగునీరు గ్రామాలకు తాగునీరు అందించాలని, వారు కోరారు. అధికార వైసీపీ ప్రభుత్వం నిధులుకేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తే ఊరుకోమని ఈ ప్రాంత రైతులందరినీ సమైక్యపరచిపెద్ద ఎత్తున ఉద్యమాలుచేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐమండల కార్యదర్శి గిడ్డయ్య, కౌలు రైతు సంఘం కార్యదర్శి శాంతప్ప,రామలింగడు,ముని,తిమ్మప్ప ,నరసింహులు,ఈరన్న, భీమన్న,ఉరుకుందు, లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా ఆయకట్టు పంటలను కాపాడండి

విశాలాంధ్ర - కర్నూల్ జడ్పీ : హంద్రీనీవా నీరు నమ్ముకుని రైతులు బ్రతుకుతున్నారని రైతులను కాపాడడానికి కృషి చేయాలని హెచ్ ఎన్ఎస్ ఎస్ఎస్ అధికారి ఎస్సీ ఇరిగేషన్ రామ్ గోపాల్ కు జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయం లోని మినీ సమావేశం భవనంలో జడ్పీ స్థాయి సంఘ సమావేశం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సీఈవో జి.నాసర రెడ్డి అధ్యానంలో నిర్వహించారు. ఈ సమావేశాన్ని కర్నూల్ జిల్లా నంద్యాల జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఉత్తర్వుల మేరకు గ్రామీణ అభివృద్ధి వ్యవసాయం సాంఘిక సంక్షేమం విద్యా వైద్య మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ ఆర్థిక ప్రణాళిక పనులకు సంబంధించి ఏడుస్థాయి సంఘ సమావేశాల్లో సమీక్ష నిర్వహించారు. తమ శాఖలకు కేటాయించిన సమయానికి ఆయా ప్రభుత్వ శాఖ అధికారులు జడ్పీటిసి సభ్యులు సీఈఓలు హాజరయ్యారు. ఆయా మండలాలలో సమస్యలు నిలిచిపోయిన పనులు ప్రభుత్వ నుంచి వచ్చే నిధులను గురించి కొనసాగించారు. దేవనకొండ మండలానికి చెందిన జడ్పిటిసి నెంబర్ హంద్రీనీవా నీరు రైతులకు నీరు అందించాలని అడగడంతో హెచ్ ఎన్ఎస్ అధికారితో అక్టోబర్ నెల నుంచి అందిస్తానని చెప్పడం జిల్లా చైర్మన్ నిరబోతుల పాపిరెడ్డి రైతులకు పంటలు చేతికి వచ్చేంతవరకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖలకు చెందిన జిల్లా అధికారులు ప్రసంగించారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బుజ్జమ్మ ,డిఆర్ఓ మధుసూదన్,జెడ్పిటిసి సభ్యులు జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణ అధికారి సుబ్బారెడ్డి,సిసి అశ్విని కుమార్ ,కార్యాలయ పర్యవేక్షకులు బసవ శేఖర్ ,ఆయా శాఖల చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీరు కష్టాలు తీర్చండి

విశాలాంధ్ర -హొళగుంద : మండలంలోని పొన్నూరు కొట్టాలలో గత వారం నుండి మంచినీటి బోరు చెడిపోయి గ్రామానికి మంచినీరు కరువయ్యా అని వైకాపా నాయకుడు పల్లె ఈరన్న ఉరుకుందు మంగళవారం తెలిపారు. మంచినీటి కోసం ప్రజలు ఎల్ఐసి దిగువ కాలువకు ద్విచక్ర వాహనంపై వెళ్లి కలుషిత నీటిని తీసుకువచ్చి తాగుతున్నారని ఎల్ఎల్సీ నీరు త్రాగడం వల్ల అనారోగ్య పాలవుతున్నారని ఆరోపించారు. ఎస్సీ కాలనీలో మంచినీటి ట్యాంక్ లీకేజీగా ఉన్నదని అపరిశుభ్రంగా ఉన్నదని మంచినీరు సరఫరా కాక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని దళితులు వాపోయారు. మంచినీటి బోరు చెడిపోయి ఏళ్లు గడుస్తున్నా సంబంధిత అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపించారు. మంచినీటి సరఫరా కాకపోయినా మంచి నీటి బోరుతోనైనా సేద తీర్చుకునేవారుమని అన్నారు. 57 డిస్ట్రిబ్యూటరీ కాలువ నీళ్లు గ్రామ సమీపంలో ప్రవహించేవని గత వారం నుండి కాలువకు అధికారులు నీటి సరఫరా చేయడంతో మరింత ఇబ్బంది కలిగిందని కాలనీ మహిళలు వాపోయారు మంచినీటి బోరు పనిచేయక మంచినీటి సరఫరా కాక ఖాళీగా ఉన్న మంచినీటి ట్యాంకు 57 వ డిస్ట్ర్యూటరీలో కాలువ నీరు ప్రవహించక నానా అవస్థలు పడుతున్న సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు పేర్కొన్నారు. ప్రజలకు పశువులకు త్రాగునీటి ఎద్దడి ఏర్పడిందని సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని మంచినీటి ఎద్దడిని నివారించి ప్రజలకు మంచినీటి సరఫరా చేయాలని వైకాపా నాయకుడు పల్లె ఈరన్న ఊరుకుందు విజ్ఞప్తి చేశారు.

కృష్ణా జలాల పన:పంపిణీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - పత్తికొండ : కృష్ణా జలాల పున : పంపిణీ పై మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో మోహన్ దాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల పున: పంపిణీ పై కేంద్రం తీసుకున్న నిర్ణయం వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ వ్యాజ్యం దాఖలు చేసిందని, ఈ కేసు విచారణలో ఉండగానే మోడీ ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అడ్డగోలు నిర్ణయాలు చేయడం సరైనది కాదన్నారు. నాలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి సమస్యను రెండు రాష్ట్రాలకే పరిమితం చేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తమకేమీ పట్టనట్లు, రాష్ట్ర ప్రయోజనాలను బిజెపికి తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. కృష్ణా జలాల పన: పంపిణీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, ప్రజా సంఘాల నాయకులు నెట్టికంటయ్య, మాదన్న, జొహరాపురం కాశి, విజయ్, రవి, నాగరాజు, పులి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలందరికీ రక్ష..ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-కోసిగి: పేద ప్రజలందరికీ రక్ష జగనన్న ఆరోగ్య సురక్షని మంత్రాలయం వైసిపి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సజ్జలగూడెం, వందగల్లు, కోల్మన్ పేట గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.మండల ఇంచార్జీ మురళీమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయం నందు సర్పంచ్.శ్రీమతి జలవాడి నర్సమ్మ అధ్యక్షతన, ఈఓపీఆర్డీ అరుణ్ రషీద్ అద్వరంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ,ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఆరోగ్య రూపకల్పనలో భాగంగా సిఎం జగనన్న కుటుంబంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆశావర్కర్లు,ఏ యన్ యంలు ప్రతి ఇంటికి వెళ్ళి వ్యక్తిగత ఆరోగ్య వివరాలను సేకరించి, అందుకు అనుగుణంగా మన గ్రామంలోనే మన ప్రభుత్వ డాక్టర్లతో పరీక్షలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.దాదాపు 453మందికి డాక్టర్లు ప్రవల్లిక,భాగ్యలక్ష్మి నేతృత్వంలో వైద్యసేవలు అందించడం జరిగిందని డాక్టర్లు మనోజ్‌కుమార్,అభిరూప్ తెలిపారు. ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహాకార సంఘం అధ్యక్షులు నాడిగేని నరసింహులు,ఐరనగల్లు శ్రీనివాస రెడ్డి,దశరథ్ రెడ్డి,యన్ నాగరాజు, జగదీష్ స్వామి,షౌఖత్ అలీ,హొళగుంద కోసిగయ్య, పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం

విశాలాంధ్ర - చిప్పగిరి : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొని జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి కుటుంబానికి వైద్య సేవలు అందిస్తుందని ఏరురూ గ్రామ సర్పంచ్ తిమ్మాపురం వెంకటలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏరురూ గ్రామమునందు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని స్థానిక డాక్టర్ జమీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యన బారిన పడి వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న నిరుపేదల కొరకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించేందుకు జగనన్న సురక్ష పథకమును రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని, కనుక ప్రతి ఒక్కరు జగనన్న సురక్షి ద్వారా వైద్యం చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ వైద్య శిబిరము నందు బిపి, షుగర్, కంటి వైద్యంతోపాటు గర్భిణీ స్త్రీలకు వివిధ పరీక్షలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాల ద్వారా 0 నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు, గర్భని స్త్రీలకు, బాలింతలకు అందించే పోషక ఆహారంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కొండయ్య, పంచాయతీ కార్యదర్శి జయరాం నాయక్, బంటనహళ్ పంచాయతీ కార్యదర్శి ప్రమీల, ఏఎన్ఎం సువర్ణ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మిరప సాగులో తామర పురుగులను నివారించే ఉత్పత్తులను ఉపయోగించండి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : దక్షిణాది రాష్ట్రాలలో 50నుంచి 80 శాతం వరకు మిరప పంట రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్ లలో తామర పురుగు (త్రిప్స్) ఒకటని. ఈ తామర పురుగులను నివారించే ఉత్పత్తులను ఉపయోగిస్తే అధిక పంట దిగుబడులు సాధించవచ్చని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సిఇఒ ఎన్‌కె.రాజవేలు పేర్కొన్నారు. మిరప సాగు తామర పురుగు నివారణపై మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకలోని మిర్చి రైతులకు త్రిప్స్ సంభావ్య ముప్పుగా కొనసాగుతోందన్నారు.త్రిప్ పై సమర్థవంతంగా పనిచేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటను తెగుళ్ల మరియు కీటకాల నుండి రక్షణ పొందవచ్చన్నారు.మిరప పంట ఉపరితలాన్ని,మిరప మొక్క భాగాల నుండి కణ రసాన్ని త్రిప్స్ పీలుస్తాయన్నారు. దీని ఫలితంగా పువ్వులు ఎండిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుందన్నారు. రైతులు త్రిప్స్ ను పూర్తి గా ఎదుర్కొనేందుకు సహాయపడే ఉత్పత్తిని సరిగ్గా ఉపయోగించడం చాలా ప్రధానమని పేర్కొన్నారు.మిరప సాగులో మొదటి పిచికారీగా గ్రేసియా,15-25 రోజుల మధ్య గ్రెసియా ఆర్మురాక్స్ ఉపయోగించినప్పుడు సమర్థవంతమైన రక్షణను అందిస్తా యన్నారు .ఇతర రసాయనాల తో పోలిస్తే త్రిప్స్, పంట తినేసే తెగుళ్లపై గ్రేసియా నియంత్రణ అధికమన్నారు.పురుగుమందుల ఉపయోగంపై రైతులకు ఎల్లప్పుడు అవగాహన కల్పిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు.

రాజు మృతి బాధాకరం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ లో హామాలిగా ఏఐటీయూసీ అనుబంధ కార్మికుడిగా పనిచేస్తున్న హెచ్. రాజు(45) అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ యజమాని అశోక్ నంద రెడ్డితో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకన్న జిల్లా సమితి సభ్యులు కల్లుబావిరాజు, హమాలీ సంఘం నాయకులు భీమన్న, బినిగిరి రామాంజనేయులు శ్రీనివాసులు పలువురు కలిసి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిన్న వయసులోనే అనారోగ్యానికి గురై మృతి చెందడం బాధాకరమని అజయ్ బాబు తెలియజేశారు. అశోక్ నందిని తో అంత్యక్రియల కోసం రూ,10వేలు ఆర్థిక సహాయాన్ని చేశారు. కార్మికుల కర్షకులకు ప్రభుత్వ సహాయం అందజేయాలని కోరారు.

కారు ద్విచక్ర వాహనం ఢీ... ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : గోనెగండ్ల గ్రామ సమీపంలో భారత్ గ్యాస్ గోడౌన్ దగ్గర కారు బైకు ఢీ కొన్నాయి. ఎమ్మిగనూరు పట్టణం ఎస్సీ కాలనీ నాలగిండ్ల గేరి నివాసులైన మద్దమ్మ కుమారుడు ఫ్రాంచీస్ భార్యాభర్తలు బైక్ పై ఎమ్మిగనూరుకు వస్తుండగా స్కూటర్ వెనుక భాగం వస్తున్న కర్ణాటక కు చెందిన కారు టైరు పేలి బైక్ను ఢీ కొట్టింది. దీంతో స్కూటర్ పై ఉన్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. అటువైపు గోనెగండ్ల నుండి ఎమ్మిగనూరుకు వస్తున్న టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కనకవీడు రాజులు ప్రమాదంను చూసి వెంటనే 108 కు సమాచారమిచ్చి అంబులెన్స్ లో గాయాలైన వారిని ఎక్కించి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. ప్రాణాపాయ స్థితినుండి బయటపడ్డారు. పెను ప్రమాదం తప్పింది.

ఇంటర్ మార్కుల జాబితా తీసుకెళ్లండి

విశాలాంధ్ర - వెల్దుర్తి రూరల్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఈ ఏడాదిమార్చిలో పబ్లిక్, మే నెలలో సప్లిమెంటరీ పరీక్షల్లో పాసైన విద్యార్థులు తమ కళాశాలను సంప్రదించి వారి వారి మార్కుల జాబితా తీసుకెళ్లాలని ప్రిన్సిపల్ నాగభూషణరెడ్డి తెలిపారు. పాసైనా వారందరి ఒరిజినల్ మార్క్స్ మెమోలు కాలేజీకి చేరుకున్నాయన్నారు. విద్యార్థులు వచ్చేటప్పుడు తమ వెంటఒక స్మార్ట్ ఫోన్ తీసుకురావాలన్నారు. మరిన్నివివరాలకు 8019282708 నంబర్లో సంప్రదించాలని కోరారు.

అంబికాశిశుకేంద్రం సందర్శన

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూలు అంబికాశిశుకేంద్రం ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు కర్నూలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు లోని అంబికాశిశుకేంద్రం ను సందర్శించారు. మానసిక వికలాంగులకు కూడా సమాజంలో మిగతా వారి లాగానే జీవించే హక్కు కలదని పేర్కొన్నారు. మానసిక వికలాంగుల హక్కులకు భంగం కలిగితే వారిపై కఠిన చర్యలు కలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబికాశిశుకేంద్రం కో ఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, మానసిక వికలాంగులు పాల్గొన్నారు.

హార్టీకల్చర్ హబ్బుగా తీర్చిదిద్దుతాం...

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల పరిధిలో ని కప్పట్రాళ్ల గ్రామంలోని కళ్యాణ మండపంలో సేట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సే ట్రీస్ సంస్థ కార్పొరేట్ హెడ్ శరణ్య హాజరై రైతులకు వివిధ రకాల మామిడి, బత్తాయి, జామ, ఉసిరి, అవకాడ్, దానిమ్మ, అంజూర, సీతాఫలం, టెంకాయ, టేకు, మహాగని మరియు ఎర్రచందనం మొదలగు పండ్ల మొక్కలను 64 మంది రైతులకు గాను 25000 మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు బహుళ అంతస్తుల పండ్ల తోటలు వేసి వాటి ద్వారా అధిక లాభాలు పొందడమే మా సంస్థ యొక్క లక్ష్యమని తెలియజేశారు. అనంతరం దేవనకొండ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మొక్కలు అందిస్తున్న సే ట్రీస్ సంస్థ గ్రామ దత్తపుత్రుడు ఆకే రవి కృష్ణ ఐపీఎస్ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం గత సంవత్సరంలో నాటిన పండ్ల తోటలను సందర్శించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన బయోగ్యాస్ యూనిట్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ బి.నారాయణ,రిసోర్స్ పర్సన్ చింతమాను రవికుమార్, చిత్తమాను పెద్దలింగడు ఫీల్డ్ రిసోర్స్ పర్సన్ సుధాకర్ రైతులు పాల్గొన్నారు.